జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం 7 జూన్ 2026 పేజీలు: 6

## ఓటర్ల హక్కుల విషయంలో ఎలాంటి
# నిర్లక్ష్యం ఉండకూడదు

-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
-ఎస్ఐఆర్ లో గుర్తించిన అనామలసిస్ లను జూన్ 10లోగా పరిష్కరించాలి
-జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదు
-రాబోయే నాలుగు రోజులు అనామలసిస్
-పరిష్కారానికే ప్రాధాన్యత ఇవ్వాలి
-జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించనున్న బీఎల్వోలు
-ఎస్ఐఆర్ పై సంబంధిత అధికారులకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్



## ఆస్తి నేరాల నివారణ పై ప్రజలు
# అవగాహన కలిగి ఉండాలి

### ఏసిపి వసుంధర ఐ.పీ.ఎ.స్
### కల్లూరు డివిజన్ ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి

సత్తుపల్లి జూన్06(ప్రజా జ్యోతి)
ఆస్తి నేరాల నివారణపై ప్రజలు అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, కల్లూరు డివిజన్ ఏసిపి వసుంధర యాదవ్ అన్నారు.
ఇటీవల కాలంలో గృహ చోరీలు,రాత్రివేళ దొంగతనాలు ,ఇతర ఆస్తి సంబంధిత నేరాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కల్లూరు డివిజన్ పోలీసు శాఖ ప్రజలకు కొన్ని ముఖ్యమైన సూచనలు తెలియజేస్తుందని
వసుంధర యాదవ్ అన్నారు.
ప్రతి పౌరుడు తమ ఇల్లు, కుటుంబం ,విలువైన ఆస్తుల రక్షణ కోసం జాగ్రత్తలు



## వైరా రింగ్ నుండి గ్రీన్ ఫీల్డ్ వరకు డబల్ రోడ్డు
# ఎన్నేళ్లు పోస్తారు..

వైరా జూన్ 6 ప్రజా జ్యోతి
వైరా పట్టణంలో రింగ్రోడ్డు సెంటర్ నుండి గ్రీన్ ఫీల్డ్ హైవే వరకు ఒకటిన్నర కిలోమీటర్లు నాలుగు రోడ్ల రహదారి నిర్మాణానికి మూడేళ్లయినా.. పూర్తికాలేదు. సగం పూర్తిచేసిన రోడ్డు పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తేనే రోడ్డు పూర్తి చేస్తానని గుత్తేదారు తేల్చి చెప్పడంతో, దాదాపు 3 ఏళ్ళు గడిచిన రోడ్డు పనులు పూర్తిగా జరగలేదు. రవాణా వాహనాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. వాహనాల రాకపోకలతో దుమ్ము విపరీతంగా రావటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పాలకులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు.!ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో నిత్యం నెలకు నాలుగైదు సార్లు ఏదో ఒక మంత్రి తిరుగుతున్న దృశ్యం మనకు కనిపిస్తది. అయినప్పటికీ రోడ్డు అభివృద్ధి మాత్రం జరగటం లేదు. ఇదిలా ఉంటే గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారికి వాహనాల రాకపోకల గత నెలలో పర్మిషన్ ఇవ్వడంతో హైదరాబాద్, సూర్యాపేట, ఖమ్మం, ఇతర నగరాల నుంచి వచ్చే వాహనాలు



# నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
జిల్లాకు కేటాయించిన మహిళ సమాఖ్య ఆర్టిసీ బస్సుల ముఖ్యమంత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి తగిన చర్యలు చేపట్టాలి
ప్రభుత్వ పాఠశాల పునప్రారంభం లోపు యూనిఫామ్స్ సిద్దం చేయాలి



# ఓటర్ల హక్కుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఓటర్ల హక్కుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదనీ,జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదనేదే జిల్లా యంత్రాంగం లక్ష్యమనీ, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో గుర్తించిన అనామలసిస్ లను జూన్ 10లోగా పూర్తిస్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులకు ఎస్ఐఆర్ పై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో 2002 ఎస్ఐఆర్ ఓటరు జాబితాలో నమోదైన ఓటర్లు,వారసులు, కుటుంబ సభ్యులను ప్రస్తుత ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియలో గుర్తించిన అనామలసిస్ లను వెంటనే సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి బూత్ స్థాయి అధికారి (బీఎల్‌వో) ఎర్నెట్ 1.0లో అందుబాటులో ఉన్న అనామలసిస్ జాబితాను పరిశీలించి సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. పేర్లు, ఇంటి పేర్లు, జనన తేదీలు లేదా ఇతర వివరాలలో తేడాలు ఉన్నా అనామలసిస్ గా పరిగణిస్తారని తెలిపారు.అనామలసిస్ సవరణకు తప్పనిసరిగా క్షేత్ర స్థాయి విచారణ నిర్వహించి అవసరమైన ఆధారాలు సేకరించాలని, మొత్తం ప్రక్రియను ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ ద్వారా రికార్డు చేయాలని ఆదేశించారు. జూన్ 10 తర్వాత ఇ ఆర్ జాబితా ఫ్రీజ్ అవుతుందని, ఆ తర్వాత సవరణ ప్రక్రియ మరింత క్లిష్టతరమవు తుందని తెలిపారు.అందువల్ల రాబోయే నాలుగు రోజులు బీఎల్‌వోలు ఇతర పనులను పక్కనపెట్టి అనామలసిస్ పరిష్కారానికే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అన్‌మ్యాప్డ్ ఓటర్ల విషయంలో వారు ప్రస్తుతం గ్రామంలో నివసిస్తున్నారా, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లారా,జీవించి ఉన్నారా లేదా మరణించారా అనే వివరాలను సేకరించాలని తెలిపారు. జనన తేదీలను కూడా ధృవీకరించాలని సూచించారు.భారత ఎన్నికల సంఘం గుర్తించిన 11 రకాల గుర్తింపు పత్రాలలో ఏదో ఒకటి అన్‌మ్యాప్డ్ ఓటర్లు సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.జూలై 1, 1987కు ముందు జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని తెలిపారు. జూలై 1, 1987 నుంచి డిసెంబర్ 2, 2004 మధ్య జన్మించిన తమ పత్రాలతో పాటు తల్లిదండ్రుల్లో ఎవరిదైన ఒకరి పత్రాన్ని సమర్పించాలని,డిసెంబర్ 2,2004 తర్వాత జన్మించిన వారు తమతో పాటు, తల్లిదండ్రులిద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటి సర్వే నిర్వహించి ఎన్యూమరేషన్ ఫారాలు స్వీకరిస్తారని తెలిపారు.మ్యాపింగ్ సక్రమంగా జరిగిన ఓటర్లు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలని సూచించారు.అన్‌మ్యాప్డ్ ఓటర్లు గుర్తింపు పత్రాలను, అనామలసిస్ ఉన్న ఓటర్లు సంబంధిత ఆధారాలను సమర్పించాలని పేర్కొన్నారు.సెర్ప్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు, మెప్మా సిబ్బందికి జూన్ 11న ఎస్ఐఆర్‌పై శిక్షణ నిర్వహిస్తామని తెలిపారు.పనితీరు తక్కువగా ఉన్న బీఎల్‌వోలను జూన్ 10లోగా గుర్తించి వారికి ప్రత్యేక సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బీఎల్‌వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు పూర్తి వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు.ఇల్లు తాళం వేసి ఉంటే బీఎల్‌వోలు మూడు సార్లు సందర్శిస్తారని,జశీవతీ .వఉఱ.స్త్రశీజ.ఱఅ ద్వారా కూడా ఎన్యూమరేషన్ ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకుని సమర్పించవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య,కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీఓ శ్రీనివాస్,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, తహసీల్దార్లు,కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ,డిటిలు,రెవెన్యూ ,సెర్ప్,ఏఓలు,సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

14

# నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టి అన్ని జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు.శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నీట్ పరీక్ష నిర్వహణ, ప్రభుత్వ పాఠశాల పున:ప్రారంభం కు యూనిఫామ్స్ తయారీ, వరి కొనుగోలు ప్రక్రియ, జూన్ 9న జరిగే మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం, ధాన్యం కొనుగోలు పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ఖమ్మం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు,బెంచీలు,బల్లలు,కుర్చీలు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌళిక సదుపాయాలను సమకూర్చాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో నిర్దేశించిన రూట్ లో మాత్రమే పరీక్ష పేపర్లను పరీక్ష కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు.పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలనీ,విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు అందుబాటులో ఉండాలని, పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని,ప్రతి విద్యార్థిని నిశితంగా పరిశీలించిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని పేర్కొన్నారు. ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు.జూన్ 9వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాల్లోని అన్ని బస్సులు ఆయా మండలాల నుంచి మహిళా సంఘాల సభ్యులను తీసుకొని సాయంత్రం 4 గంటల లోపల హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ కి చేరుకునే విధంగా చూడాలని సూచించారు. మహిళలకు మార్గమధ్యలో భోజనాలు, తాగు నీరు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో డిఈఓ చైతన్యజైనీ, డిఎంహెచ్ఓ రామారావు, ఆర్టీసీ డీఎం, వివిధ శాఖల సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# ఆస్తి నేరాల నివారణ పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

తప్పనిసరిగా పాటించాలన్నారు.ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు,రాత్రి నిద్రించే ముందు తలుపులు, కిటికీలు సక్రమంగా తాళం వేసి ఉన్నాయో నిర్ధారించుకోవాలనీ,ఇంట్లో అధిక మొత్తంలో నగదు,బంగారం ఇతర విలువైన వస్తువులు నిల్వ ఉంచకుండా బ్యాంకు లాకర్లను వినియోగించాలనీ సూచించారు.ఇంటి పరిసరాల్లో తగిన వెలుతురు ఉండేలా చూడాలనీ,
బలమైన తాళాలు, సెక్యూరిటీ డోర్లు ఇతర భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు కనిపించిన వెంటనే,సమీప పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని,ఇళ్లు, వ్యాపార సంస్థలు ఇతర ముఖ్య ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో పొరుగువారికి, బంధువులకు సమాచారం ఇవ్వాలని,ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అప్రమత్తంగా ఉండడం వలన ఆర్థిక నేరాలు జరగకుండా నిరోధించవచ్చని అన్నారు.ఆస్తి నేరాల నివారణ,గుర్తింపును మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ పలు చర్యలను చేపడుతోందని తెలిపారు.రాత్రి వేళల్లో ప్రత్యేక నైట్ పెట్రోలింగ్,గ్రామాలు, కాలనీలు ప్రధాన రహదారులపై మొబైల్ పెట్రోలింగ్,నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా, సీసీటీవీ ఫుటేజ్ విశ్లేషణ , సాంకేతిక ఆధారాల సేకరణ,
నేర ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని అన్నారు.
ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్టడం సాధ్యమవుతుంది. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు,కార్యకలాపాల గురించి వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు , డయల్-100 కు సమాచారం అందించాలని అన్నారు.

# వైరా రింగ్ నుండి గ్రీన్ ఫీల్డ్ వరకు డబల్ రోడ్డు ఎన్నేళ్లు పోస్తారు

వైరా రింగ్ రోడ్డు నుండి బయలుదేరి గ్రీన్ ఫీల్డ్ నుండి రాజమండ్రి వైపు ప్రయాణాలు కొనసాగుతున్నాయి. అటు నుంచి వచ్చే వాహనాలు వైరాలోనే హైవే దిగాల్సి ఉంది, రాకపోకల భారీ వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. వైరా రింగ్ రోడ్ సెంటర్ వాహనాల రద్దీకి తట్టుకోలేక ట్రాఫిక్ విపరీతంగా జామ్ అవుతుంది. ట్రాఫిక్ నియంత్రణ లేక నిత్యం వాహనాల ప్రమాదాలు గురుగుతున్నాయి. ఇటీవల కాలంలో రోడ్డు మరణాలు సంభవించిన ప్రమాదాలు జరిగాయి. ప్రమాదాల సంఖ్య పెరిగింది. మధిర రోడ్ లో ఉన్న రెసిడెన్సి గర్ల్స్ కాలేజ్, హై స్కూల్ ఉన్నాయి. ఈ స్కూల్స్ ముందు నుండి, గ్రీన్ ఫీల్డ్ వరకు రోడ్డు విరువైపులా భారీ వాహనాలను నిలిపి ఉంచుతున్నారు. దాంతో స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. అధికారులు రింగ్ రోడ్ లో కనీసం సిగ్నల్స్ కూడా ఏర్పాటు చేయడం లేదు. అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా వైరా ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి పెట్టి రింగురోడ్డుని అత్యంత వేగంగా నాలుగు రోడ్ల కూడలి ఉన్నటువంటి రింగుని విస్తరింపజేసి, సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని స్థానికుల కోరుతున్నారు.

# నిట్ విద్యార్థుల నిరసనకు కాంగ్రెస్ సంఘీభావం

మధిర జూన్ 6

నిట్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్. నాగేశ్వరరావు విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును అయోమయంలోకి నెట్టివేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం నిర్వహించిన విద్యార్థుల ఆందోళన కార్యక్రమానికి ఆయన సంఘీభావం ప్రకటించారు.

ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ, దేశంలోని అత్యున్నత విద్యాసంస్థలుగా పేరొందిన నిట్‌లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర విద్యాశాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకుండా వారి భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కేంద్ర విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

నిట్ విద్యార్థుల డిమాండ్లు నెరవేరే వరకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతుతో వారి పోరాటానికి అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. అవసరమైతే మరో రెండు రోజుల పాటు విద్యార్థులతో కలిసి సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. విద్యార్థుల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కిలారి శ్రీలత, బట్ట సాయి గణేష్, కొత్త పవన్, పుష్పరాజు, బొడ్డు సురేష్, నర్పనేని అఖిల్, గద్దల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహార సరుకులు పంపిణీ

**చింతకాని జూన్ 06 ప్రజాజ్యోతి :**
మండల పరిధిలో తిర్లాపురం గ్రామంలో ఎండలు మండుతున్నాయి.గ్రామాల్లో ప్రజలు బయటకువచ్చేందుకు జంకుతున్నారు. వేసవి కారణంగా అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల హాజరు శాతం తగ్గింది. గర్భిణిలు, బాలింతలు తప్ప అంగన్‌వాడీ కేంద్రాలకు ఎవ్వరూ రావడం లేదు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం లబ్ధిదారులకు అంగన్ వాడీ సరులును ఇంటికే పంపించాలని నిర్ణయించింది. జూన్ 1 నుంచి 13 వ తేది వరకు ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. జూన్ 14 నుంచి యథావిధిగా కేంద్రాలను ప్రారంబించనున్నారు. చింతకాని మండలంలో పరిధిలో 26 గ్రామాలు అంగన్ వాడీ కేంద్రాలు ఉన్నాయి.అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలు,గర్భిణులు, చిన్నారులకు ప్రతీ రోజు ఉడకబెట్టిన గుడ్లు, బాలామృతం, పాలు, మురుకులు, అన్నం పప్పుతో కూడిన పోషకాహారం అందిస్తారు. ప్రస్తుతం ఎండలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ప్రతి మండలంలో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీంతో అంగన్వాడీ కేంద్రాలకు సెలవులు ఇవ్వగా, పోషకాహార లోపం ఉండకూడదనే ఉద్దేశంతో ఇంటికే సరుకులు అందించనున్నారు. 3 నుంచి 5 ఏళ్ల పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు 30 గుడ్లు, ఏడు నెలల నుంచి మూడేళ్ల వారికి 16 గుడ్లు, ఆరు లీటర్ల పాలు, మంచి నూనె, కందిపప్పు, బియ్యం, సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు



వీరబాబు అంగన్వాడి ట్రైడ్ సూపర్వైజర్ సత్యవతి,గ్రామ సెక్రెటరీ ఉమారాణి,అంగన్వాడి టీచర్ నాగ సీతారత్నం,గోగుల నరసింహారావు,4వ వార్డ్ సభ్యుడు చాపలమడుగు మధు,బండి వర్షకుమారి,గోదా దీపిక,గోగుల నాగమణి,చాపలమడుగు రేణుక, గోగుల అంజమ్మ, చాపల మడుగు సైదులు,ఐతం సీతారాములు, గ్రామస్తులు,యువతి యువకులు, గర్భిణీ స్త్రీలు,తదితరులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే మట్టా

**చంద్రుపట్లలో 46 మంది మత్స్యకారులకు గుర్తింపు కార్డు పంపిణీ**



**కల్లూరు, జూన్ 06 : ప్రజా జ్యోతి**
శనివారం చంద్రుపట్లలో మత్స్య పారిశ్రామిక సంఘం నూతన సభ్యులకు గుర్తింపు కార్డులు పంపిణీ కార్యక్రమం డాక్టర్ సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ చేతుల మీదుగా జరిగింది. గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు నూతనంగా మత్స్య పారిశ్రామిక సంఘంలో నూతన సభ్యులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి గారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో తమకు మంచి మెజారిటీ గెలిపించినటువంటి ఈ గ్రామాన్ని మోడ్రన్ గ్రామంగా తీర్చిదిద్దామని గతంలో 32 ఇల్లు ఇచ్చామని, 30 లక్షల రూపాయలు సిసి రోడ్లు ఇచ్చామని, 200 పైగా కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని, ఇంకా కొన్ని ప్రతిపాదనలు ఉన్నాయని అన్ని హామీలు పూర్తి చేస్తామని అన్నారు. నూతనంగా గుర్తింపు కార్డులు పొందినటువంటి మత్స్యకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ కల్లూరు మండల అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు స్థానిక నాయకులు ఏఎంసీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు, మాజీ ఎంపిటిసి కుక్క, నాగమ్మ, వార్డు సభ్యులు దుగ్గిరాల సీతారాములు జీనుగు విజయదాసు, నాయకులు కాటమనేని బాబురావు,తూము నరసింహారావు, వల్లపు నేని అప్పారావు, గద్దె భాస్కర రావు, లింగనబోయిన బోయిన సూరయ్య, పైళ్ల నాగేశ్వరరావు, గంధం చిరంజీవి, తిప్పారెడ్డి రామనరసింహారావు, నెల్లూరు జగదీష్, కోలా సత్యనారాయణ, లింగనబోయిన నాగేశ్వరరావు, తిప్పారెడ్డి జగన్నాథం, బూసి శీను, తిప్పారెడ్డి నరసింహారావు, ఆముదాల వెంకటేశ్వరరావు లింగనబోయిన వెంకటనారాయణ తిప్పారెడ్డి నరేంద్ర, శీను, నాగరాజు, బాలకృష్ణ, వెంకటకృష్ణ, నాగరాజు, మహేష్, రామకృష్ణ, కోలా వీ, దంతాల ఉదయ్ కిరణ్, లింగబోయిన భాను ప్రకాష్, ఆముదాల ముత్యాలరావు, పంచాయతీ సెక్రెటరీ లక్ష్మణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల కరపత్రాలు ఓపెనింగ్ చేసిన నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి



**చింతకాని జూన్ 06 ప్రజాజ్యోతి :**
మండల పరిధిలోని నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026-2027 విద్యాసంవత్సరము సంబంధించిన కొత్త అడ్మిషన్లు కరపత్రాలు నాగులవంచ గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు మార్నింగ్ టిఫిను, మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పిస్తుందని అన్నారు మరియు తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం లో ఒత్తిడి లేని విద్యను ఉచితంగా అందించుటకు. ఎంపీసీ, బైపీసీ, సి ఈ సి, హెచ్ఈ సి, ఏల్ ఎం ఒడి టీ, ఏ సి పి ఒఎం మొదలకు ఈ కోర్సులు ఉన్నవి. నాగులవంచ జూనియర్ కళాశాల విద్యార్థులు భవిష్యత్తును వారి కలలను సాకారం చేయటమే లక్ష్యముగా భావించి పనిచేస్తున్న ప్రిన్సిపల్ శ్రీ పి.నవీన్ బాబు గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం టెన్త్ క్లాస్ విద్యార్థులు నాగులవంచ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ లో చేరి పాతర్లపాడు గ్రామనికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మరియు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులు పాలుగోన్నారు.

## ఫ్రీ ప్రైమరీ విద్య కేంద్రాలలో నియామకాలకు దరఖాస్తు చేసుకోండి.

నేలకొండపల్లి, జూన్ 6 ప్రజా జ్యోతి:
మండలం లోని ఫ్రీ ప్రైమరీ విద్యా కేంద్రాలలో పని చేయటకు టీచర్లు, ఆయాల కోరకు అర్హత కలిగిన వారు దరఖాస్తు లు చేసుకోవాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు కోరారు. మండల విద్యా వనరుల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... మండలం లోని బైరవునిపల్లి, రాయగూడెం, చెరువుమాధారం, పైనంపల్లి, సింగారెడ్డిపాలెం(ఎన్ఎస్ఈపీ), నాచేపల్లి ప్రాథమికొన్నత పాఠశాలలను పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా మంజూరు చేశారు. ఈ పాఠశాలలో టీచర్ల గా, ఆయా లుగా పని చేసేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.8 వ తేది నుంచి 9 వ తేది వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. మండల విద్యా వనరుల కేంద్రంలో 'ధరఖాస్తులు అందించాలని సూచించారు. టీచర్ కు రూ.8 వేలు, ఆయా లకు రూ.6 వేలు గౌరవ వేతనాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కావునా అర్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

# చింతకానిలో గ్రామ సభ

**సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ఆధ్వర్యంలో గ్రామ ప్రణాళికలు ఏర్పాటు.**





**చింతకాని జూన్ 06 ప్రజాజ్యోతి :**
చింతకాని మండల కేంద్రంలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99రోజుల లో భాగంగా ముగింపు గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క గ్రామ సభలో చింతకాని గ్రామం లో కొన్ని అభివృద్ధి కార్యక్రమలపై చర్చించడం జరిగింది.రాబోయే వర్ష కాలంలో వివిధ వ్యాధులు గురించి అవగాహనా కల్పించారు, అదేవిదంగా పంట వ్యర్థలను కాల్చవద్దని వ్యవసాయం అధికారులు సూచనలు చేశారు.రోడ్డు ప్రమాదంలో చనిపోయిన పదవ వార్డు మెంబర్ మాతంగి నాగరాజుకు సంతాపం తెలుపుతు
కొన్ని నిముషాలు పాటు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈయొక్క కార్యక్రమం లో సర్పంచ్ కిలారు మనోహర్ బాబు,ఉప సర్పంచ్ కోలా ఉమారాణి, వార్డు మెంబెర్స్, వివిధ శాఖ అధికారులు పాల్గొనడం జరిగింది.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
త్రైమాసిక తనిఖీల్లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి,రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి సోమవారం తనిఖీ చేశారు.ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్ళీ ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు.తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి మాట్లాడుతూ,ఈవిఎంల భద్రత ముఖ్యమైనదని,సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ,నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు,కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ,రాజకీయ పార్టీ ప్రతినిధులు
ఆమ్ ఆద్మీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ, బిఆర్ఎస్, బీజేపి, సిపిఐ(ఎం), ఐ.ఎన్.సి., తెలుగు దేశం పార్టీ ప్రతినిధులు ఎస్.సుబ్బారావు,వి.రామయ్య,ఎల్.సతీష్ బాబు,వి.రాజేష్,ఎన్.వీర బాబు,ఏ.గోపాల్,పాలడుగు టి.ఆర్. కృష్ణ ప్రసాద్,సంబంధిత అధికారులు,తదితరులు ఉన్నారు.



# పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని వినతి

రఘునాథపాలెం ప్రజా జ్యోతి

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా అనుబంధ సంఘం. ఏఐయుకేఎస్ అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రఘునాథపాలెం మండలం ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడమైనది ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ ఉప సంఘం 14 రకాల ఖరీఫ్ పంటలను కనీస మద్దతు ధరలు ,ఎంఎసిపి, 2026 2027 సంవత్సరాలకు పెంచడానికి నిర్ణయం. తీసుకుంది.12 సంవత్సరాల క్రితం అధికారంలోకి రాకపూర్వం స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అనుసరించి సమగ్ర వ్యవసాయ ఉత్పత్తి ఖర్చుల ప్రతిపాదిక కనీసం మద్దతులను నిర్ణయిస్తామని కేంద్ర ప్రభుత్వ వాగ్దానం చేసింది కానీ ఈనాడు ఆ ఊసేపోలేదు రైతంగం యావత్తు రోడ్డుకి ఆందోళనకు పూనుకున్న కేంద్ర ప్రభుత్వం మౌనవహిస్తూ వస్తుంది విత్తనాలు రసాయన ఎరువులు పురుగుమందులు కూలీల వేతనాలు డీజిల్ విద్యుత్ సాగునీరు మొదలైన ఉత్పత్తి రకాల ధరలు ఆకాశాన్ని అంటుతున్న వీటిని పరిగణంలోకి తీసుకోకుండా ఎం ఎస్ పి ఎ2ంఎఫ్ ఎల్ ప్రకారం నిర్వహించారు ఇది సాధారణంగా సీ2కంటే సుమారు 30% తక్కువ అయినా ప్రభుత్వం తనను తాను సమర్థించుకోవడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు రైతులకు లాభదాయ ధరలు ఇస్తున్నట్టుగా వ్యవసాయ ఖర్చులో మరియు ధరల కమిషన్ వాదిస్తూ ఉంది ఉత్పత్తి ఖర్చులు సంవత్సరంకి సంవత్సరం పెరుగుతున్నాయి దానితో ప్రభుత్వం ప్రకటించిన ఎంఎస్పీకి రైతులు పెట్టిన పెట్టుబడులను ఏమాత్రం సరిపోవటం లేదు తీర పండించిన పంటను మార్కెట్కు తీసుకెళ్తే ఎంఎస్పి కంటే తక్కువ ధరలకే మధ్య దళారీలు రైతులు





బలవంతన అమ్ముకోవాల్సి వస్తుంది ప్రభుత్వం వరి మొక్కజొన్న పత్తి కందిలాంటి పంటలకు ఏ సీజన్లో కూడా కొనుగోలు కేంద్రాలు సకాలంలో తెరిచింది లేదు రైతులు ఎంఎస్పీ కట్టే తక్కువ ధరకు కమిషన్ ఏజెంట్లకు అమ్ముకొని నష్టపోతున్న పట్టించుకున్న దాఖలాలు లేవు రైతులు ప్రతి సీజన్లో ఆందోళనకు దిగితేనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనుగోలు కేంద్రాలు తీరుస్తూ ఉన్నాయి. ఇది వాస్తవం కాదా ఇప్పటికైనా రైతు సమస్యల పరిష్కారం చేసే విధంగా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా సహకార దర్శి పాశం అప్పారావు జిల్లా కోశాధికారి కేలోతు. లక్ష్మణ్. ఖమ్మం డివిజన్ కార్యదర్శి ధరావత లక్ష్మణ్ అఖిలభారత కార్మిక సంఘం జిల్లా నాయకులు కూరాకుల నరసయ్య కేలోతు పాపారావు కేలోతు.వెంకన్న. గోనగంటి వీరబాబు మేక రామారావు సత్యం మండలం నాయకులు భూక్య. శంకర్ జాటోతు.బావసింగ్ బాలిల నరసింహారావు. చెక్కల వీరబాబు కేలోతు .మోహన్. తదితరులు పాల్గొన్నారు

## రైతు భరోసా దిశగా ఎమ్మెల్యే అడుగులు

### తాహశీల్దార్ కార్యాలయం లో రాగమయి ఆకస్మిక తనిఖీ

**కల్లూరు, జూన్ 06 : ప్రజా జ్యోతి**

రైతుల కష్టాలు తీర్చేందుకు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నేరుగా రంగంలోకి దిగారు. కల్లూరు మండల పర్యటనలో భాగంగా రైతులు తమ భూ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో, వెంటనే స్పందించి కల్లూరు మండల రెవెన్యూ అధికారి కార్యాలయానికి స్వయంగా వెళ్లారు. తాహశీల్దార్ బ్రమేశ్వర్ తో సమావేశమైన ఎమ్మెల్యే రాగమయి, పెండింగ్ లో ఉన్న రైతుల భూ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. తక్షణమే పరిష్కరించేందుకు వీలున్న సమస్యలను ఎలాంటి జాప్యం లేకుండా, రైతులకు ఇబ్బంది కలగకుండా పరిష్కరించాలని తహశీల్దార్ కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో కోర్టు పరిధిలో ఉన్న సమస్యలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. కోర్టు ద్వారానే పరిష్కారం అయ్యే అంశాలను రైతులకు



అర్థమయ్యే భాషలో వివరించి, వారిలో ఉన్న అపోహలు తొలగించాలి అని తహసీల్దార్ కు దిశానిర్దేశం చేశారు.రైతుల సమస్యలపై ఎమ్మెల్యే నేరుగా రెవిన్యూ కార్యాలయానికి వెళ్లి సమీక్షించడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అర్జున్ రావు, టౌన్ అధ్యక్షులు ఉస్మాన్, గ్రామ సర్పంచులు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతు పట్టా భూమిలో రోడ్డు ఏర్పాటు

**అధికారులు రైతుల నడుమ తీవ్ర ఉద్రిక్తత**

**నష్టపరిహారం అందించినంకనే పనులు చేపట్టాలి**

**రైతు మొహమ్మద్ మౌలానా**


ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :

ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు సమీపంలోని ఖమ్మం--మహబూబాబాద్ రహదారిపై రైతు పట్టా భూమిలో నుంచి రోడ్డు ఏర్పాటు చేస్తున్న విషయంలో శనివారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఖమ్మం--మహబూబాబాద్ నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనుల్లో భాగంగా రైతు మహమ్మద్ మౌలానాకు చెందిన భూమిలో రోడ్డు నిర్మాణం చేపట్టడాన్ని కుటుంబ సభ్యులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

రైతులు తెలిపిన వివరాల ప్రకారం, నాయుడుపేట సర్కిల్ నుంచిఖమ్మం--మహబూబాబాద్ నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఎదులాపురం రెవెన్యూ పరిధిలోని 64వ సర్వే నంబరులో ఉన్న పట్టా భూమి గుండా రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. శనివారం అర్ధరాత్రి నుంచి యంత్రాలతో పనులు ప్రారంభించగా, విషయం తెలుసుకున్న రైతు కుటుంబ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అయినప్పటికీ మరుసటి రోజు కూడా భారీ పోలీసు బందోబస్తుతో రెవెన్యూ అధికారులు పనులను కొనసాగించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా రైతు మహమ్మద్ మౌలానా మాట్లాడుతూ, తమ కుటుంబానికి ఏడు తరాలుగా 64వ సర్వే నంబరులో వారసత్వంగా ఉన్న పట్టా భూమిని ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భారీ సంఖ్యలో పోలీసులు, అధికారులను



మోహరించి తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ భూమిలో నుంచే రోడ్డు నిర్మాణానికి అవకాశం ఉన్నప్పటికీ కావాలనే తమ విలువైన వ్యవసాయ భూమిలో నుంచి రోడ్డు వేస్తున్నారని ఆయన ఆరోపించారు. అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, అయితే చట్టబద్ధంగా తమకు చెందిన పట్టా భూమిని కోల్పోవాల్సిన పరిస్థితి ఎందుకు వస్తోందని ప్రశ్నించారు.తమ భూమిని స్వాధీనం చేసుకోవాల్సి వస్తే ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లించాలని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులు, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టేందుకు కూడా వెనుకాడబోనని హెచ్చరించారు.



## వార్డు సభలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తామన్న కమిషనర్



**కల్లూరు, జూన్ 06 : ప్రజా జ్యోతి**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ముగింపు కార్యక్రమంలో భాగంగా కల్లూరు మున్సిపాలిటీ 16 వ వార్డు సభ శుక్రవారం విజయవంతంగా జరిగింది. కల్లూరు అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ విగ్రహం ఎదుట కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ సభకు మున్సిపల్ కమిషనర్ ఎం. రామచంద్రరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు, వృద్ధాప్య పెన్షన్లు, తాగునీటి సరఫరా, విద్యుత్ సమస్యలను కౌన్సిలర్, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కమిషనర్ రామచంద్రరావు ఈ సమస్యలను అతి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, మున్సిపాలిటీ బిల్ కలెక్టర్, మెప్మా, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతో పాటు పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## టిప్పర్ ద్వారా ఇసుక అక్రమ రవాణా చేస్తూ రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తి అరెస్ట్

### చింతకాని ఎస్సై వీరేందర్




**చింతకాని జూన్ 06 ప్రజాజ్యోతి :**

శుక్రవారం తెల్లవారుజామున చింతకాని గ్రామానికి చెందిన మాతంగి నాగరాజు మరియు అతని స్నేహితుడు లింగాల మహేందర్ ఖమ్మంలోని ఆసుపత్రిలో ఉన్న తమ స్నేహితుడిని పరామర్శించి తిరిగి బైక్‌పై చింతకానికి వస్తుండగా,ఉదయం సుమారు 4:00 గంటల ప్రాంతంలో పందిళ్లపల్లి సబ్‌స్టేషన్ సమీపంలో బోనకల్ నుండి ఖమ్మం వైపు వస్తున్న ఇసుక టిప్పర్‌ను డ్రైవర్ అతివేగంగా,నిర్లక్ష్యంగా నడుపుతూ ఎదురుగా వస్తున్న వారి బైక్‌ను ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో మాతంగి నాగరాజు తీవ్ర గాయాల కారణంగా సంఘటనా స్థలంలోనే మృతి చెందగా,లింగాల మహేందర్ తీవ్ర గాయాలపాలయ్యాడు. ప్రమాదం అనంతరం టిప్పర్ డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలివేసి పరారయ్యాడు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా,టిప్పర్ డ్రైవర్ తోట వెంకటేశ్వర్లు, తండ్రి మల్లయ్య, వయస్సు 32 సంవత్సరాలు, వృత్తి డ్రైవర్, నివాసం కంచికచర్ల, ఎన్టీఆర్ జిల్లా, పోలీసుల ఎదుట లొంగిపోయాడు. అతనిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగింది.

## సిపిఐ పార్టీ మండల కమిటీ సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక





రఘునాథపాలెం ప్రజా జ్యోతి

ఖమ్మం నగరంలోని గిరి ప్రసాద్ భవనం నందు భారతీయ కమ్యూనిస్టు పార్టీ రఘునాథపాలెం మండలం కౌన్సిల్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ కౌన్సిల్ సమావేశంలో సిపిఐ పార్టీ మండల కమిటీ సభ్యులుగా పుటాని తండ గ్రామపంచాయతీకి చెందిన కామ్రేడ్ బానోతు నాగేశ్వరరావు మరియు కెసిఆర్ నగర్ గ్రామానికి చెందిన కామ్రేడ్ నాదెండ్ల పుల్లయ్యలను సిపిఐ జిల్లా, మండల నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బానోతు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రఘునాథపాలెం మండల వ్యాప్తంగా పార్టీ విస్తరింప చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. భారతీయ కమ్యూనిస్టు పార్టీ జిల్లా మండల నాయకులు మండల కమిటీలో తీసుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో సమస్యలు మా దృష్టికి వచ్చిన సమస్యను పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తామన్నారు సమస్యలపై రాస్తారోకోలు ధర్నాలు నిర్వహించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే విధంగా కృషి చేస్తామన్నారు.

# ఆస్తి నేరాల నివారణకు జాగ్రత్తలు పాటించాలి

## కల్లూరు ఏసీపీ

**కల్లూరు, జూన్ 06 : ప్రజా జ్యోతి**

ఇటీవల కాలంలో గృహ చోరీలు, రాత్రివేళ దొంగతనాలు, ఇతర ఆస్తి సంబంధిత నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కల్లూరు డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శుక్రవారం విజ్ఞప్తి చేశారు. ప్రతి పౌరుడు తమ ఇల్లు, కుటుంబం, విలువైన ఆస్తుల రక్షణ కోసం తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

పోలీసులు జారీ చేసిన ముఖ్య సూచనలు

1. ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు, రాత్రి నిద్రించే ముందు తలుపులు, కిటికీలకు సక్రమంగా తాళాలు వేశారో లేదో నిర్ధారించుకోవాలి.
2. ఇళ్లలో అధిక మొత్తంలో నగదు, బంగారం, విలువైన వస్తువులు నిల్వ ఉంచకుండా బ్యాంకు లాకర్లను వినియోగించుకోవాలి.
3. ఇంటి పరిసరాల్లో రాత్రివేళ తగిన వెలుతురు ఉండేలా చూసుకోవాలి.
4. బలమైన తాళాలు, సెక్యూరిటీ డోర్లు, ఇతర భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలి.
5. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు సంచరిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి.
6. ఇళ్లు, వ్యాపార సంస్థలు, ఇతర ముఖ్య ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.
7. బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో పొరుగు వారికి లేదా బంధువులకు సమాచారం ఇవ్వాలి.




కల్లూరు డివిజన్ పోలీసులు చర్యలు ఆస్తి నేరాల నివారణ మరియు గుర్తింపు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖకు చేపడుతుంది. రాత్రి వేళల్లో ప్రత్యేక నైటు పెట్రోల్ గ్రామాలకు కాలనీ మరియు ప్రధాన రహదారులపై మొబైల్ పెట్రోలింగ్ మేర చరిత్ర కలిగిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా. టీవీ ఫుటేజ్ విశ్లేషణ మరియు సాంకేతిక అధికారుల సేకరణ నేర ప్రభావిత ప్రాంతంలో ప్రత్యేకత తనిఖీలు. ప్రజల భద్రతే పోలీసు శాఖ ప్రధాన ధ్యేయమని, పౌరులు సహకరిస్తేనే నేరాలను అరికట్టగలమని ఏసీపీ పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా కల్లూరు పోలీస్ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని కోరారు.

## నాగులవంచ ప్రభుత్వ కళాశాల కరపత్రాలను విడుదల చేసిన సర్పంచ్ పర్చ రామచంద్రరావు



చింతకాని జూన్ 06 ప్రజాజ్యోతి :నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026 బి27 విద్యా సంవత్సరమునకు సంబంధించి అడ్మిషన్లు ప్రారంభమైన సందర్భంలో కళాశాల కరపత్రాలను చిన్నమండవ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ చేతుల మీదగా ప్రారంభించారు..ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి నవీన్ బాబు గారు మాట్లాడుతూ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరాలలో గత ఐదు సంవత్సరాల నుండి జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో ర్యాంకులతోపాటు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో జిల్లాస్థాయిలో పలుమార్లు పథకాలను సాధించి గవర్నమెంట్ కళాశాల నాగులవంచ ప్రతిష్టను ఇనుమడింప చేయటం జరిగింది అని తెలియజేశారు గ్రామ సర్పంచ్ పర్చ రామచంద్రరావు గారు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో మరియు రాష్ట్రస్థాయిలో ర్యాంకులను సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు చిన్నమండవ హై స్కూలులో పదవ తరగతి పాసైన విద్యార్థులు నాగులువంచ కళాశాలలో జాయిన్ కావాలని కోరారు అంతేకాకుండ ప్రభుత్వం విద్యార్థులకు ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని వాటిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తంగిరాల మాధవి గ్రామపంచాయతీ సెక్రటరీ రామకృష్ణ పంచాయతీ పాలకవర్గ సిబ్బంది మరియు కళాశాల అధ్యాపకులు గ్రామ పెద్దలు యువతి యువకులు పాల్గొన్నారు

# బాలలలో నాయకత్వ లక్షణాలు పెంపొందించి బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమేబాల పంచాయతీ ప్రధాన ఉద్దేశం



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:**

నేటి బాలలే రేపటి నాయకులని, మంచి లక్ష్యాలు ఏర్పర్చుకొని కృషి చేస్తే ఎ రంగంలో అయిన విజయాలు సాధించవచ్చని ఉమెన్ సేఫ్టీవింగ్ సిఐడి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం ఖమ్మం రూరల్ మండలం లోని గొల్లపాడు నందుగల సి ఎం ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఏ హెచ్ టి యు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బాలపంచాయతీ కార్యక్రమానికి బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ శ్రీమతి భారత రాణి గారి తో కలిసి ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడారు. బాలల ఆలోచనలు, అభిప్రాయాలు సమాజ అభివృద్ధికి దోహదపడతాయని,చిన్నప్పటి నుంచే నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత,క్రమశిక్షణ అలవర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించగలరని అన్నారు.బాలపంచాయతీలు విద్యార్థుల్లో సమస్యలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాలు సూచించే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా ఎంతో ముఖ్యమని విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టిసారించాలని సూచించారు.అనంతరం ఎస్సై రాజా రామ్ మాట్లాడుతూ, పిల్లల ఆలోచనల్లోనే సమాజ భవిష్యత్తు దాగి ఉందన్నారు .పాఠశాల స్థాయి నుంచే ప్రజాస్వామ్య విలువలను అలవర్చుకోవాలని విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు సైబర్ నేరాలు,మాదకద్రవ్యాలదుష్ప్రభావాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బాల పంచాయతీ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, సామాజిక స్పృహను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రతి విద్యార్థి బాధ్యతాయుత పౌరుడిగా ఎదిగి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు తమ గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను ప్రస్తావిస్తూ వాటి పరిష్కారానికి సూచనలు అందించారు.ఈ కార్యక్రమం నందు భరోసా ఎస్సై షాహినా, ఏ హెచ్ టి యు భాస్కర్, స్థానిక సర్పంచులు శ్రావణి మహేష్ ఏఐడీఎస్జీవో కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ వి రాజేష్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ కే సుజాత ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరావు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మరియు గ్రామస్తులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## జూన్ 8న సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

జూన్ 8న సోమవారం నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా అధికారులు సోమవారం నిర్వహించు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొనన్నుందున జూన్ 8న నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## వార్డు అభివృద్ధిలో నిమగ్నమైన కౌన్సిలర్ బలరామయ్య



**వైరా జూన్ 6 ప్రజా జ్యోతి**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని17వ వార్డు అభివృద్ధిలో భాగంగా శనివారం ఆవార్డు కౌన్సిలర్ రాచబంటి బలరామయ్య రోడ్డు ఇరువైపులా పేరుకుపోయిన పిచ్చి మొక్కలను జెసిపితో తొలగించి ట్రాక్టర్ల ద్వారా ఊరు ఎలపులకు తరలిస్తున్నారు. తన వార్డు పచ్చదనంతో గ్రీన్ వార్డుగా ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో వార్డు సుందరీకరణకు పూనుకున్నారు. రాబోవు తొలకరి కాలానికి మొక్కలు నాటీ 17 వార్డుని గ్రీన్ ఫీల్డ్ గా తయారు చేస్తానని బలరామయ్య అన్నారు.

## బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ అధ్యక్ష పదవి రేసులో ఎస్‌కే గౌసుద్దీన్



**కారేపల్లి, జూన్ 6,ప్రజా జ్యోతి:**

సింగరేణి మండలానికి చెందిన ఎస్‌కే గౌసుద్దీన్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్ష పదవి రేసులో ఉన్నట్లు టిఆర్ఎస్ మండల రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, పార్టీ అధినేత లు ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన పలు సందర్భాల్లో ఉద్యమ కార్యక్రమాల్లోభాగస్వామ్యమయ్యారని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు.అలాగే వైరా ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజాసేవకుడిగా గుర్తింపు పొందిన గౌసుద్దీన్‌కు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలు ఉన్నాయని, వైరా ప్రాంతానికి చెందిన మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారని అభిమానులు చెబుతున్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న గౌసుద్దీన్‌ను బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడిగా నియమించాలని ఆయన అభిమానులు, మద్దతుదారులు పార్టీ అధిష్ఠానాన్ని కోరుతున్నారు. ప్రజల్లో నిరంతరం ఉంటూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న నాయకుడికి ఈ పదవి ఇవ్వడం ద్వారా మైనార్టీ వర్గాల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

## నేడే వైద్య శిబిరం...

ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:

తమ్మినేని సుబ్బయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహిస్తున్న వైద్య శిబిరం ఆదివారం నిర్వహించనున్నట్లు సీపీఎం కార్యదర్శులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,వడ్లమూడి నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో ఖమ్మం ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి,పిల్లలమర్రి సుబ్బారావు పాల్గొంటారని తెలిపారు.ఈ క్యాంపులో షుగర్,బీపీ,ఇతరత్రా వ్యాధులకు నెలకు సరిపడా మందులు కేవలం 100 రూపాయలకే అందించబడుతున్నట్లు తెలిపారు.అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మండలంలో 6 ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభం

**మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య**

**బోనకల్, జూన్ 6 (ప్రజా జ్యోతి):**
మండలంలో 6 ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభం కానున్నట్లు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య అన్నారు. జిల్లావ్యాప్తంగా 114 పూర్వ ప్రాథమిక పి ప్రైమరీ స్కూల్ పాఠశాలలు మంజూరు చేయబడగా దీనిలో భాగంగా మండల పరిధిలోని బోనకల్, మోటమర్రి, ముష్టికుంట్ల, చిన్న బీరవల్లి, చొప్పకట్లపాలెం, తూటికుంట్ల గ్రామాల ప్రాథమిక పాఠశాలలు ప్రీ ప్రైమరీ స్కూల్ గా మంజూరు అయినందున ఈ విద్యా సంవత్సరంలో ఆయా పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విభాగాలలో ప్రవేశాలు చేపడనున్నాయని ఎంఈఓ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి పాఠశాలకు ఒక ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఒక ఆయా పోస్టు ఖాళీగా ఉన్నందున ఈ పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ కు ఇంటర్మీడియట్, లేదా ఇంటర్ కు సమానమైన విద్యా అర్హత కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా ప్రారంభ బాల్య విద్య లేదా ప్రాథమిక బోధన సంబంధిత అర్హతలు కలిగి ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. ఎంపిక కాబడిన అభ్యర్థులు పాఠశాల విద్యాశాఖ నిర్దేశించిన శిక్షణను తప్పనిసరిగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా "ఆయా" పోస్టుకు కనీస విద్యా అర్హత పదవ తరగతి పాసై ఉండాలని అన్నారు. ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకునేవారు అదే గ్రామపంచాయతీకి సంబంధించి న వారై ఉండి, అదే గ్రామంలో నివాసము ఉండేవారు మాత్రమే ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నోటిఫికేషన్ విడుదల తేదీ నాటికి 18 నుండి 44 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలన్నారు. ఎస్సీ , ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ లకు అభ్యర్థులకు ఐదు సంవత్సరాల వయోపరిమితి ఉంటుందన్నారు. మాజీ సైనికులకు మూడు సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాలు సడలింపు ఉంటుందని తెలిపారు. నోటిఫికేషన్ ఈనెల 6వ తేదీ నుండి ప్రారంభమైనందున 8వ తేదీ నుండి 9వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరణ ఉంటుందని తెలిపారు. 10 వ తేదీన మండల ఎంపిక కమిటీ ద్వారా దరఖాస్తుల పరిశీలన జరుగునన్నారు. 11వ తేదీన ఆర్డీవో, సబ్ కలెక్టర్ ఎంపిక కమిటీ ద్వారా జరుగుతాయి అన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉంటా.... బొంతు సుమలత

**ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటాను, నేరుగా సమస్యను చెప్పవచ్చు**

**సత్తుపల్లి జూన్06(ప్రజా జ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా, శనివారం ముగింపు కార్యక్రమం మూడో వార్డులో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత వేణు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక కృషి, వారి సహాయ సహకారాలతో 3వ వార్డును రాబోయే రోజుల్లో మున్సిపాలిటీని అన్ని రంగాల్లోనూ మరింతగా అభివృద్ధి చేస్తానని తెలియజేశారు. వార్డులో ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు,ఎదురైన, ఎప్పుడైనా తనను నేరుగా వచ్చి కలవవచ్చు అని అన్నారు. నేను ఎప్పుడూ మీకు అందుబాటులోనే ఉంటూ,మీ కుటుంబ సభ్యురాలుగా,అండగా ఉంటానని అభివృద్ధిలో తిరుగులేకుండా అభివృద్ధి చేస్తానని,ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులందరూ తమ




పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని, రాబోయే వర్షాకాలం రిత్యా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిశుభ్రత తోనే రోగాలు దూరం అవుతాయని, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. విద్యారంగం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అధికారుల సహాయ సహకారాలతో వార్డు ను మరింత అభివృద్ధి చేస్తానని వార్డు ప్రజలకు తెలియజేశారు. ఆమె వెంట మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, వార్డు కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల విక్రయాలపై టాస్క్‌ఫోర్స్ కొరడా

**అనుమతి లేని, హెచ్.టీ. పత్తి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు**
**రూరల్ ఎస్ ఐ రాయుడు**

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :**
ఖమ్మం రూరల్ మండలంలోని తల్లంపాడు గ్రామంలో శనివారం మండల విత్తన, టాస్క్‌ఫోర్స్ అధికారులు విత్తనాల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రైతులకు నకిలీ, అనుమతి లేని విత్తనాలను విక్రయించినా లేదా అంటగట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.ఈ సందర్భంగా దుకాణాల్లో ఇన్వాయిస్‌లు, ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు, లైసెన్స్‌లు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ప్రస్తుతం విత్తనాల అమ్మకాల సీజన్ కొనసాగుతున్న నేపథ్యంలో రైతులకు నాణ్యమైన, అధిక దిగుబడినిచ్చే వంగడాలను మాత్రమే అందుబాటులో ఉంచాలని వ్యాపారులకు సూచించారు.అదేవిధంగా నిషేధిత హెచ్.టీ. పత్తి విత్తనాల విక్రయం లేదా కొనుగోలు చేయడం నేరమని స్పష్టం చేశారు. హెచ్.టీ. పత్తి విత్తనాల



అమ్మకాలపై ప్రత్యేకంగా ఆరా తీశారు. విత్తన సీజన్ ముగిసే వరకు జిల్లాలో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని, దుకాణాల్లో స్టాక్ వివరాలను బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు.ఈ తనిఖీల్లో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు మిట్టపల్లి సతీష్, ఖమ్మం రూరల్ మండల వ్యవసాయ అధికారి జె. ఉమా నగేష్, ఖమ్మం రూరల్ ఎస్సై రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గేదెల దొంగల ముఠా అరెస్ట్

ఎర్రుపాలెం ప్రజా జ్యోతి
మండల పరిధిలోని పలువురు రైతుల గేదెలను దొంగతనంగా తరలిస్తూ పట్టుబడ్డ నలుగురిని ఎర్రుపాలెం పోలీసులు అరెస్ట్ చేశారు. మధిర రూరల్ సీఐ మధు తెలిపిన వివరాల మేరకు మే నెల 30 న రాజుపాలెం కి చెందిన చప్పిడి రాధాకృష్ణ ఫిర్యాదు తో రమేష్ కుమార్ తన సిబ్బందితో శనివారం ఉదయం పెద్ద గోపవరం లింక్ రోడ్డు సమీపంలో వాహన తనిఖీల్లో భాగంగా రెండు అశోక లైలాండ్ లను తనిఖీ చేయగా సంతకు తరలించే రెండు గేదెలు ఒక దూడను తరలించే వాహనాలను పట్టుకొని విచారించగా ... పెనుగంచిప్రోలు కు చెందిన కంభం సాయి, పెనుగొండ సాయి ఓర్సు గోపాలకృష్ణ, ముద్ర కోల గోపీచంద్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు . వీరిలో మరికొందరు పరారీలో ఉన్నట్లు సీఐ మధు తెలిపారు. గంపలగూడెం, బోనకల్లు, చింతకాని తదితర గ్రామాల్లో తరచు గేదెల దొంగతనం మోటార్ల దొంగతనం జరుగుతున్న నేపథ్యంలో పలుచోట్ల గేదెల దొంగతనం కేసు నమోదు చేసి నట్లు తెలిపారు.




# కల్లూరు లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**56 మందికి రూ. 15.75 లక్షల సాయం**



**కల్లూరు, జూన్ 06 : ప్రజా జ్యోతి**
కల్లూరు మండల రైతు వేదికలో శనివారం సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 56 మంది లబ్ధిదారులకు రూ.15,75,500/- విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. అనారోగ్యంతో బాధపడి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న సహాయం కొంత మేర ఊరటనిస్తోందని పేర్కొన్నారు. చెక్కులు అందజేసే సమయంలో లబ్ధిదారుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ బ్రహ్మేశ్వర్, ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోట్రు అర్జునరావు, మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.కె ఉస్మాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయండి



సత్తుపల్లి జూన్06(ప్రజా జ్యోతి)
పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో గల డబల్ బెడ్ రూమ్ దగ్గర,కొన్ని సంవత్సరాల నుంచి డ్రైనేజీ వ్యవస్థ లేక అనేక ఇబ్బందులు ప్రజలు పడుతున్నారని తెలుసుకున్న,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఇటీవల ఎస్టిమేషన్ తయారు చేయించి, పనులు ప్రారంభించారు. శనివారం ఆయన పనులను పరిశీలించి త్వరితగతిన డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా నిర్మాణం చేపట్టాలని, వర్షాకాల రీత్యా డబల్ బెడ్ రూమ్ లో నివసించే వారికి ఎటువంటి ఇబ్బంది ఉండకూడదు అన్న ఉద్దేశంతో ఆయన పనులను పరిశీలించారు. వర్షాలు ఎక్కువ అయితే పనులకు ఆటంకం కలుగుతుందని,తొందరగా ప్రారంభించిన పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆయన వెంట వార్డు కౌన్సిలర్లు,పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# సిలార్బీ సేవలు ప్రశంసనీయం

నేలకొండపల్లి, జూన్ 6 ప్రజా జ్యోతి:
మండల పరిషత్ లో సేవలు అందించిన యం.డీ. సిల్బా సేవలు ప్రశసంనీయమని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్గా విధులు నిర్వహించి కామేపల్లి మండల పరిషత్ కార్యాలయం కు బదిలీ పై వెళ్తున్న సిలాబ్బీ ని కార్యాలయం సిబ్బంది శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... వృత్తిలో మంచి పేరు సంపాధించుకోవాలని సూచించారు. ఎక్కడా ఉన్నా మనం చేసిన సేవలే గుర్తింపునిస్తాయని పేర్కొన్నారు. వృత్తి రీత్యా ఇటు అధికారులు, అటు ప్రజా ప్రతినిధుల నుంచి ప్రశంసలు అందుకున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ రాజ్యలక్ష్మి, సిబ్బంది నవీన్, కృష్ణ, ఉపేందర్, నాగరాజు, ఆఫ్రిద్, ఆప్సర్, మైబూబీ, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

